విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 25, ఆగస్టు 2024

ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- నాలుగు ఏటీఎం కేంద్రాల్లో చోరీలు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో ఇటీవల ఏటీఎం కేంద్రాల్లో దొంగతనాలు పాల్పడిన అంతర్ రాష్ట్ర హర్యానా దొంగలు ముఠాను అరెస్టు చేశామని శనివారం ఎస్పీ పి జగదీష్ తెలిపారు. విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. హర్యానా రాష్ట్రం సుహా జిల్లా అలీమియో గ్రామానికి చెందినరాబిన్ (21), సుహా జిల్లా ఘసేరా గ్రామానికి చెందిన సలీం(30), హుక్మాఖాన్(32) రోజ్ కామియో గ్రామం, సుహా జిల్లా, హర్యానా రాష్ట్రం, మజీద్(35) ఆల్ గని గ్రామం, భరత్ పుర జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం, షాకీర్, వయస్సు 40 సం.లు, అలీమియో గ్రామం, సుహా జిల్లా, హర్యానా రాష్ట్రానికి చెందిన వీరు నిందితులు.

పరారీలో ఉన్న ముఠా సభ్యులు.. వాసీం 2) సద్దాం, టౌసిఫ్, రాహుల్,హర్షద్, వారీష్ 7) అతావుల్ల వారి వద్ద నుంచి లారీ, చోరీలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, 5- సెల్ ఫోన్లు, రూ. 2 లక్షల నగదు, మూడు ఇనుప రాడ్లు, బాకు, కారం పొడి ప్యాకెట్, శానిటైజర్ స్ప్రే బాటిల్, పెయింట్ స్ప్రే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 4వ తేదీన తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో స్థానిక రాంనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపం లోని ఎస్బిఐ ఏటిఎం వద్దకు ప్రస్తుతం అరెస్టయిన ఐదుగురు పరారీలో ఉన్న ఏడుగురు కలిసి మొత్తం 12 మంది రెండు కార్లలో వెళ్లారు. ఏటీఎం కేంద్రం సమీపంలోని అనువైన ప్రదేశంలో ఈ రెండు కార్లను ఉంచి చోరీ చేసేందుకు ఏటీఎం వద్దకు వెళ్లారు. పోలీసులు గానీ స్థానికులు గానీ గమనించ కుండా ఏటీఎం కేంద్రం పరిసర ప్రాంతాల్లో నిఘా కోసం వీరిలో 08 మందిని వలయంగా ఉంచారు. మిగతా నలుగురిలో గ్యాస్ కటింగ్‌లో ప్రావీణ్యుడైన సద్దాం సహా నలుగురు నిందితులు ముఖాలకు ముసుగులు తొడిగి... ఏటిఎం సిసికెమేరాలకు బ్లాక్ రంగు స్ప్రే చేసి ఏటిఎం కేంద్రంలోకి వెళ్లారు. ఏటిఎం మిషన్ ను గ్యాస్ కట్టర్ ద్వారా సద్దాం కట్ చేసి అందులో ఉన్న రూ. 29,80,000/- నగదు ఎత్తుకెళ్లారు. వీరి ఖర్చుల కోసం చెరో రూ. 5 వేలు తీసుకుని మిగతా మొత్తం డబ్బును పరారీలో ఉన్న రాబిన్ వద్ద ఉంచారు. షాకీర్, ఇంకొకరు కలిసి లారీలో వెళ్లగా... మిగితా 10 మంది నిందితులు రాబిన్ సహా రెండు కార్లలో వెళ్లారు. ఈనెల 2వ తేదీ గార్లదిన్నె పోలీసు స్టేషన్ పరిధి కల్లూరు ఎస్బిఐ ఏటిఎంలో రూ. 3,28,600, జూన్ 7 వ తేదీ అర్ధరాత్రి 1:00 గంట సమయంలో కూడేరు మండల కేంద్రంలోని ఏటిఎం సెంటర్లో రూ.18,41,300, ఫిబ్రవరి 8వ తేదీ అర్ధరాత్రి అనంతపురం జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఏటిఎం కేంద్రంలో నగదు తీసికెళ్లే క్రమంలో పోలీసు సైరన్ రావడంతో పరారయ్యారు.

ప్రతి పని నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తవ్వాలి

- అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోపే రూ.20.40కోట్లు మంజూరు
- పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజక వర్గంలో జరిగే ప్రతి పని నాణ్యతగా ఉండాలని.. అవి నిర్దిష్ట గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గానికి ఉపాధి పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి ఆత్మకూరుకు రూ. 2.50కోట్లు, అనంతపురం రూరల్‌కు రూ. 5.10కోట్లు, రాప్తాడుకు రూ. 2కోట్లు, కనగానపల్లికి రూ. 3కోట్లు, రామగిరికి రూ. 3కోట్లు, చెన్నేకొత్తపల్లికి రూ. 3కోట్లు నిధులు విడుదలకాగా రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో రూ. 1.80కోట్లు అదనంగా నిధులు మంజూరయ్యాయన్నారు. మొత్తం రూ. 20కోట్ల, 40లక్షలతో వచ్చేనెల నుంచి పనులు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల వారిగా ఎక్కడెక్కడ అవసరం ఉందన్నది గుర్తించామని, ఈ పనుల ద్వారా గ్రామాల్లో రోడ్ల సమస్య తీరే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాలకు కనీసం నిధులు కేటాయించకుండా పాలన సాగించారని విమర్శించారు టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే ఉపాధి హామీ పథకం కింద రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేదని స్పష్టం చేశారు.

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-అనంతపురం: ఆయుష్ శాఖ అనంత ఆధ్వర్యంలో సత్యసాయి బాలికల జూనియర్ కళాశాల కోర్టు రోడ్డు అనంతపురంలో శనివారం సీజనల్ వ్యాధులపై వైద్య శిబిరం నిర్వహించారు ప్రభుత్వ హెూమియో సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు సీజనల్ వ్యాధుల రకాలు లక్షణాలు జాగ్రత్త చర్యలు నివారణ చర్యలు గురించి తెలియజేశారు. దోమ కాటు వలన మలేరియా డెంగీ జ్వరం చికున్ గున్యా మెదడువాపు ఫైలేరియా వస్తుందన్నారు. కలుషిత నీరు ఆహార పదార్థాల వలన అతి సారం టైఫాయిడ్ కామెర్లు వస్తాయన్నారు .వర్షాకాలంలో వైరస్ సంబంధ వ్యాధులైన అమ్మవారు గవద బిళ్ళలు తట్టు వస్తుందన్నారు. ఈగలు దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారానికి ఒకసారి డ్రైడే పాటించాలన్నారు. చర్మవ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆకుకూరలు కూరగాయలు పండ్ల రసాలు తీసుకోవాలన్నారు

ఇసుక అక్రమ రవాణా జరగరాదు

ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం మండల పరిదిం జుంజు రాంపల్లి గ్రామం వద్ద ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను శనివారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక స్టాక్ పాయింట్ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసి పోలీస్ అధికారులను ఆదేశించారు. 24 గంటలు ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇసుక పంపిణీకి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. స్టాక్ పాయింట్ వద్ద వాహనాలు ఎలాంటి క్యూ లేకుండా ఎప్పటికప్పుడు ఇసుక లోడ్ చేసి పంపించాలన్నారు. ఏ రోజు ఇసుక కావాలని ఆర్డర్స్ బుక్ అవుతాయో ఆరోజు లోడ్స్ డిస్పాచ్ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే ఇసుకను అందించాలని ఆదేశించారు. స్టాక్ పాయింట్ వద్ద ఎంత ఇసుక నిల్వ ఉంది, ప్రతిరోజు ఎన్ని లోడ్ లను పంపిస్తున్నారు, తదితర వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, మైన్స్ డిడి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుర్గం అభివృద్ధే ధ్యేయం..

నూతన మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని నూతన మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎవరి విధులు వారు సక్రమంగా చేసుకోవాలని అధికారులకు హితబోధ చేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సరే వదిలి పెట్టేదిలేదని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు హెచ్చరించారు. శనివారం మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామి దర్శించుకున్నారు. స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంతా కలిసి మెలసి ఉండాలన్నారు. ప్రతిచిన్న విషయానికి ఘర్షణలు పెట్టుకొని, కేసుల్లో ఇరుక్కోవడం మంచిది కాదన్నారు. సరిహద్దు గ్రామాల్లో పోలీస్ నిఘా పెంచామన్నారు. మట్టి, ఇసుక, గంజాయి, కర్ణాటక మద్యం అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపుతామన్నారు. శ్రావణమాసం పూర్తయ్యే వరకు ఈ రెండు ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీ. హీరేహాళ్ ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ హనుమంతరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధం ..

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డా.ఈబి దేవి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన వైద్య ఆరోగ్యశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో గర్భవతిగా గుర్తించి నమోదు చేసుకున్న మహిళలకు తప్పనిసరిగా నమోదు కార్డును అందజేయాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్ల ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసి పీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిసిహెచ్ఎస్ డా .పాల్ రవి కుమార్, ఏపీఆర్ఓ హరినాధనాయక్, ప్రోగ్రాం అధికారులు, డి ఐఓడా యుగంధర్, డా.సుజాత డా.రవి శంకర్, డా.నారాయణ స్వామి, డా.అనుపమ జేమ్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్ పాల్గొన్నారు.

పంచాయతీలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక ఫోకస్

- నాలుగు పంచాయతీలకు రూ.2.90 కోట్లు విడుదల
- వచ్చే నెల నుంచి పనులు ప్రారంభిస్తామని వెల్లడి

విశాలాంధ్ర-అనంతపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల అభివృద్ధికి మొదటి నుంచి ఒక కార్యాచరణతో ఉన్నామన్నారు. నాలుగు పంచాయతీల్లో సీసీ రోడ్లు ఇతర వాటికి నిధులు కావాలని గతంలోనే పంచాయతీ రాజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పుడు ఎన్.ఆర్.ఈ.జీఎస్ కింద నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. ఇందులో అనంతపురం రూరల్ గ్రామపంచాయతీకి కోటి రూపాయలు, రుద్రంపేట గ్రామపంచాయతీ 70 లక్షలు, రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీలకు 70 లక్షలు, నారాయణపురం గ్రామపంచాయతీకి 50 లక్షలు చొప్పున.. మొత్తం నియోజకవర్గానికి 2.90కోట్ల రూపాయలు నిధులు విడుదలయ్యాయన్నారు. ఈ నిధులను వినియోగించి పనులు నాణ్యతగా ఉండేలా చొరవ తీసుకుంటామన్నారు. వచ్చే నెల నుంచి పనులు ప్రారంభమవుతాయని స్థానిక ప్రజలు, నాయకుల సలహాలు కూడా తీసుకుంటామన్నారు. నగరంలో కలసిపోయి ఉన్న ఈ పంచాయతీల్ని నగరానికి ధీటుగా మారుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టాలి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక విద్యా రంగంలో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టాలని ఎస్‌టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బుక్ రాసముద్రం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నెంబర్ 117 వెంటనే రద్దుచేసి మునుపటిలాగా ప్రాథమిక పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర అదనపు కార్యదర్శి చలపతి, బికేస్ మండల అధ్యక్షుడు బాబ్జి నాయక్, మండల కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ.. 12వ పి ఆర్ సి మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, సరెండర్ లీవ్, పిఎఫ్, ఏపీ జిఎల్ఐ బకాయిలను చెల్లింపులు చేపట్టాలన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-అనంతపురం: డిజిటల్ బెదిరింపులకు వ్యతిరేకంగా విద్యార్థులు అధ్యాపకులకు సాధికారత కల్పించడం కోసం ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎస్. ఎ. కోరి మరియు డీన్ ఆచార్య సి.షీలారెడ్డి నేతృత్వంలో "సైబర్ సెక్యూరిటీ" పై ఒక చక్కటి అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమా నికి ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.కృష్ణప్రియ అధ్యక్షత వహించి సైబర్ అవగాహన ప్రాముఖ్యతను వివరిస్తూ, భద్రతాపరమైన అవగాహన, అభ్యాసాల లోపం వల్ల కలిగే నష్టాలను, సైబర్ దాడులను ఎదుర్కొనే విధానాలను గురించి చర్చించారు. అలాగే విద్యార్థిని రిమి కుమారి, సైబర్ నేరాల పరిచయం, సైబర్ నేరాల ప్రభావం మరియు వాటి సవాళ్లపై ప్రదర్శన ఇచ్చారు. ఎం. ఎస్ . సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ విద్యార్థి డి.అశోక్, హ్యాకర్లు మరియు సైబర్ నేరగాళ్ల హానికరమైన దాడుల నుండి ఇంటర్నెట్-కనెక్ట్ చేయబడిన పరికరాలు, సేవలను సైబర్ సెక్యూరిటీ రక్షించే విధానాన్ని ప్రదర్శన రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి.సుమలత, డాక్టర్ సి.కృష్ణ ప్రియ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

హైవేను పరిశీలించిన డీఎస్పీ...

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: హీరేహల్ గ్రామంలో నేషనల్ హైవే విస్తరణలో భాగంగా పోలీస్ క్వార్టర్స్ పోలీస్ స్టేషన్‌లలో కొంత భాగం హైవే రోడ్‌కు పోతుండటంతో కళ్యాణదుర్గం డీఎస్పి రవి బాబు శనివారం జాతీయ రహదారిని పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించి, పోలీస్‌స్టేషన్ కోసం స్థలం కేటాయించాలని మండల రెవెన్యూ అధికారులను కలిసి విన్నవించారు.

26న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు

విశాలాంధ్ర-అనంతపురం: ప్రతి సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా రద్దు చేశామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆటోకాడ్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు సెప్టెంబర్ 5వ తేదీ ఎలక్ట్రికల్ ఆటోకాడ్ కోర్స్ ప్రారంభిస్తున్నామని ఈ కోర్సులో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ తెలిపారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పైకోర్సుకు ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారు సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కోర్సు కు కేవలం 1500 రూపాయలు ఫీజు మాత్రమే ఉంటుందని, 30 రోజులు మాత్రమే ఈ శిక్షణ వుంటుందన్నారు.

మిట్స్ కళాశాలతో హ్యాబిలేట్ లెర్నింగ్ సొల్యూషన్స్ ఒప్పందం

విశాలాంధ-జెఎన్టియుఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డా సి. యువరాజ్, హ్యాబిలేట్ లెర్నింగ్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డా.కిషోర్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. అవగాహన ఒప్పందం ప్రకారం విద్యార్థులు, అధ్యాపకులు స్కిల్ బేస్డ్ ట్రైనింగ్ ను కంపెనీ అందజేయడం ముఖ్య ఉదేశ్యం అన్నారు. పారిశ్రామిక శిక్షణా కార్యక్రమాలను అతిథి లెక్చరర్‌లను అందించడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ లతో పాటు కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, శిక్షణ ను ఆ కంపెనీ అందజేస్తారని ఆయన అన్నారు. సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు వీధి దీపాలు అందజేత

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనా స్పత్రికి నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్‌రెడ్డి వీధి దీపాలు అందజేశారు. మెడికల్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు, రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీధి దీపాలు బహుకరించాలని ఆస్పత్రి అధికారులు కోరారు. దీనిపై స్పందించిన మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి వీధి దీపాలను ఆస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలతకు శనివారం అందజేశారు. అందుకు వారికి ఆర్.ఎం.ఓ హేమలత కృతజ్ఞతలు తెలిపారు. కాగా వీధి దీపాలను ఆస్పత్రి ఆవరణలోని ముఖ్యమైన ప్రదేశాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య..



విశాలాంధ్ర-డి.హీరేహల్: మండలంలోని దొడగట్ట గ్రామ నివాసి అయిన శ్రీ కె.రాజు తండ్రి కె.యేసప్ప(20) తను డిప్లమా మొదటి సంవత్సరం తను దొడగట్ట గ్రామము నందు తన స్వగృహంలో శనివారం ఉదయము 8.00 గంటల సమయంలో మనస్థాపము చెంది వారి ఇంటి పైకప్పుకు ఉన్న పైపులకు ఉరివేసుకోవడము వారి తండ్రి వెంటనేగమనించడముతో తక్షణ చికిత్స నిమిత్తం ఆర్.డి.టి ఆసుపత్రి కనేకల్‌కు తీసుకుపోగా చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ రెవిన్యూ సహాయకుడు తెలిపిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

నార్పల ఎస్సైగా సాగర్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-శింగనమల : నార్పల మండలం నూతన ఎస్సైగా శనివారం సాగర్ బాధ్యతలు స్వీకరించారు. నార్పల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డి బదిలీపై వీఆర్ కు వెళ్లగా తాడిపత్రి రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాగర్ బదిలీల్లో భాగంగా నార్పల ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహచర సిబ్బంది గ్రామస్తుల సహకారంతో మండలంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్సై సాగర్ సిబ్బందితో కలిసి గూగూడు గ్రామంలో వెలిసిన గూగూడు కుల్లాయి స్వామి ఆంజనేయ స్వాములను దర్శనం చేసుకున్నారు.

గుత్తి చెరువుకు నీరు విడుదల..

విశాలాంధ్ర-గుత్తి (గుంతకల్): మండలం పరిది వైటి చెరువులో శనివారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు నారాయణ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి తూము వద్ద వాలు తిప్పి గుత్తి చెరువుకు నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా కాలువలు కూడా రిపేర్ చేయలేక హంద్రీనీవా నీళ్లు కూడా ఇవ్వలేక పోయిందని, ఈ ఎన్నికలలో గుమ్మనూరు జయరాం అను నేను గుత్తి చెరువుకు నీళ్లు ఇస్తాను హామీ ఇవ్వడం అయినదని, కేవలం 70 రోజులలోనే గుత్తి చెరువుకు నీళ్లు అందించారు. అనంతరం గుత్తి ప్రజలు వై.టీ.చేరువు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ,జనసేన నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేమకల్లులో కిక్కిరిసిన భక్తులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: నేమకల్లు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా నేమకల్లు ఆంజినేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. లక్ష తులసీ దళాల అలంకరణలో భక్తులకు అంజినేయస్వామి దర్శనం ఇచ్చారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక వాహనాలు, ప్రైవేట్ వాహనాలు, ద్విచక్రవాహనాలు ద్వారా వేలాదిమంది తరలివచ్చారు. శ్రావణమాసం సందర్భంగా ప్రధాన అర్చకులు అనీల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, విష్ణు పారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించి తులసి దళాలతో విశేషంగా అలంకరణ నిర్వహించారు. నైవేద్యం సమర్పించిన అనంతరం, మహా మంగళహారతి ఇచ్చారు. కర్ణాటకలోని కంప్లీ మాజీ ఎమ్మెల్యే సురేష్ బాబు, బళ్లారి రూరల్ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి స్వామివారి దర్శించుకున్నారు. బళ్లారికి చెందిన జెల్లె హనుమంతప్ప, మీనాక్షమ్మ వారు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బళ్లి హనుమంత రెడ్డి, గాలి బసప్ప, మాజీ ధర్మకర్తలు కాశీనాథ్ శెట్టి, శాంతయ్య, వన్నూరు స్వామి పాల్గొన్నారు. ఏఎస్ఐ హనుమంత రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

పసులూరు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన టాస్క్‌ఫోర్స్ బృందం

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దపప్పూరు మండలంలోని పసులూరు గ్రామంలో ఉన్న గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్‌ఫోర్స్ టిమ్, జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ అధికారి కిశోర్ సందర్శించి పరిశీలించారు. మొదటగా జాతీయ కార్యక్రమాల అమలు తీరును, రికార్డులను, గ్రామంలో తిరిగి ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంకు విచ్చేసి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వైద్యం అందించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గ్రామంలో సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలు అనారోగ్య పాలవ కుండా వారికి సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ యస్. ఉషారాణి జిల్లా స్థాయి అధికారి జరీనా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారతి, షర్మాష్ వలి ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో సీపీఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఆరుగురు గ్రామానికి చెందిన కురు గుంట రమణ కూతురు, కళాకారుడు ఈశ్వరయ్య కుమారుని వివాహ వేడుకలుకు శనివారం సంగమేశ్వర ఆలయములో జరిగిన వివాహానికి హాజరై వరులను ఆశీర్వదించారు. ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు పాల్గొన్నారు.

ఇంటింటా ఓటరు సర్వే పక్కాగా చేపట్టాలి

విశాలాంధ్ర-రాప్తాడు : ఎన్నికల ఓటరు జాబితా ఇంటింటా సర్వే పక్కాగా చేపట్టాలని తహశీల్దార్ పి.విజయకుమారి సూచించారు. రాప్తాడులో బీఎల్‌ఓలు చేస్తున్న ఇంటింటా సర్వేను శనివారం తహశీల్దార్ పరిశీలించి నూతన ఓటరు కార్డులను పంపిణీ చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు, బదిలీకి, చిరునామా మార్పునకు, ఫొటో మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. 18 ఏళ్ల నిండిన వారిని జాబితాలో నమోదు చేయడంతో పాటు ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చొరవ తీసుకుంటున్నామన్నారు. ఈడీటీ మల్లికార్జున, ఆర్ఐ హేమావతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 25, ఆగస్టు 2024

జిల్లాలో తాగునీటి పైపులు లీకేజీలు కారాదు..

- మరమ్మతులు తక్షణమే చేపట్టాలి
- ప్రజా ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలి
। జిల్లాలో అతిసార నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి : కలెక్టర్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ టెలిఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పలు సమస్యలపై కలెక్టర్ సంబంధిత అధికారులకు దిశ దశ నిర్దేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే వినతలు ఆయా సంబంధిత శాఖ హెచ్వోడీలు క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అలాగే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే వినతలు, స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే వినుతలు జాగ్రత్తగా పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఏ రూల్ ప్రకారం వచ్చిన వినతలు తిరస్కరించారు తెలపాలని ఆదేశించారు, పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం1218 అర్జీలు రాగా అందులో 679 వినతులు 50 శాతానికి పైగా రెవెన్యూ కు సంబంధించిన అంశాలే అని తెలిపారు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వినుతుల పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖలో వచ్చిన వినతులు వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో అతిసార నివారణకు ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రతి ఇంటినీ సందర్శించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, ఇంచార్జి డీఆర్ఓ మరి పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కుంటుపడిన చేనేత పరిశ్రమను ఆదుకోండి

-సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు
చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: కుంటుపడిన చేనేత పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని, చేనేత పరిశ్రమను అభివృద్ధి పరుస్తూ, చేనేత కార్మికులను ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో చేనేత పరిశ్రమ కొద్ది రోజులుగా పూర్తిగా కుంటుపడి చేనేతను నమ్ముకున్న కార్మికులు దాదాపు 58 మంది దాకా ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని తెలిపారు. పవర్ లూమ్స్ వ్యవస్థ పూర్తిగా చేనేత కార్మికులను దెబ్బతీయడంతోనే ఆత్మహత్యలు జరుగుతున్నాయని వారు తెలిపారు. పవర్ లూమ్స్ రావడం వల్ల చేనేత కార్మికులకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులు అంతా ఈ సమస్యను పరిష్కరిస్తాము అన్న ఉత్తుత్తి మాటలు చెప్పడం దారుణం అన్నారు. ధర్మవరముకు ఒక చట్టం ఉందని వైలెన్స్ ను పూర్తిగా ఖండిస్తున్నామని, ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారో వాళ్ళ పైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇవి కేవలం మాటల వరకే పరిమితమయ్యాయే గానీ అమలులో రాలేకపోవడం దారుణము కాదా అని ప్రశ్నించారు. అధికార యంత్రము గానీ ప్రజాప్రతినిధులు గాని చేనేత పరిశ్రమ ను ఆదుకోవడంలో ఎటువంటి శ్రద్ధ కనపరచడం లేదన్నారు. ధర్మవరంలో ఓ కనుచూపు నేలలోనే ఓ పెద్ద పరిశ్రమ తీసుకువచ్చారని ఆ పరిశ్రమ ద్వారా పట్టణంలో ఉన్న కార్మికులకు ఉపాధి వస్తుందని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేస్తే, ఆ పరిశ్రమ అంతా కూడా ఇతర రాష్ట్రాల వారికి ఆ పరిశ్రమ పొందే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అక్కడ కూడా పవర్ లూమ్స్ లో ఫీవర్ టు ఫీవర్ వేసి మరి ఇక్కడి కార్మికుల పొట్ట కొడుతున్నారని ఓ పత్రిక ఛానల్లో వస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిం చారు. అక్కడ ఉన్నటువంటి ప్రాజెక్టు దగ్గరికి ధర్మవరం చేనేత కార్మికులు తీసుకెళ్లి పెద్దఎత్తున ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ధర్మవరంలో మంత్రి ఇలాఖాలోనే ఇలాంటి కార్మికుల పొట్టకొడుతున్నారంటే మరి మంత్రితో పాటు కూటమి నాయకుడు కూడా వీటి పైన స్పందించాలన్నారు. జింక రామాంజనేయులు నూరు కోట్ల ప్రభుత్వ ప్రాజెక్టును తెచ్చుకోవడమే కాకుండా, 50 శాతం సబ్సిడీ కూడా నొక్కేశారని ఆయనపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, శ్రీనివాసులు, గంగాధర, చింతా శ్రీనివాసులు, సురేష్, నర్సింలు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు విడుదల..

- మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌కు సంబంధించిన బకాయిల చెల్లింపుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ,300 కోట్లను విడుదల చేసిందని ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గత కొన్ని రోజుల కిందట రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆరోగ్య శ్రీలకు ఇక వైద్య చికిత్సలు అందించం అన్న సూచన మేరకు ఆరోగ్యశాఖ మంత్రి ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీ మేరకు 300 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ విడుదల పట్ల పట్టణ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశారు.

కోలాహలంగా శ్రీ కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ పాఠశాలలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను కోలాహలంగా నిర్వహించుకున్నారు. శ్రీకృష్ణుడు, గోపికలు, కుచేలుడు, వేషధారణలో చిన్నారులు అలరించారు. ఈ వేడుకల్లో గోపికలు శ్రీకృష్ణుని నృత్యం ఎంతగానో అందరిని ముగ్ధుల్ని చేసింది. శ్రీ కృష్ణాష్టమి ఉట్టి వేడుక, కుచేలుడి కృష్ణుని స్నేహబంధం గురించి ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం కరెస్పాండెంట్ నిర్మల జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని గొప్పతనం, చిన్ననాటి కృష్ణ లీలలు, స్నేహం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సూర్యప్రకాశ్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ కోసం ఆన్‌లైన్ ద్వారా ఓటీపీ నెంబర్ తెలపాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ హెచ్‌పి గ్యాస్ కు సంబంధించిన వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా గ్యాస్ కు దరఖాస్తు చేసుకొని తదుపరి ఓటీపీ నెంబర్ తెలిపితేనే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని డీలర్ గోవిందు చౌదరి తెలిపారు. శనివారం హెచ్.పీ గ్యాస్ కార్యాలయంలో గ్యాస్ కంపెనీ తెలిపిన మేరకు స్టిక్కర్లు, కరపత్రాలు సిబ్బంది విడుదల చేశారు. అనంతరం గోవింద చౌదరి మాట్లాడుతూ గతంలో గ్యాస్ సిలిండర్ అయిపోయిన తర్వాత కార్యాలయానికి గాని, ఆన్‌లైన్‌లో బుక్ చేసిన 24 గంటలలోపే ఇచ్చేవారని, తదుపరి కంపెనీ వారు తెలిపిన మేరకు నూతన పద్ధతిలో కొత్త నెంబర్ 88888-23456తోపాటు డీలర్ కోడ్ 41012652 తో ఆన్లైన్ చేసుకుంటే ఓటిపి నెంబర్ వినియోగదారునికి వస్తుందని, ఆ ఓటిపి నెంబరుకు ఇంటికి వచ్చే గ్యాస్ డెలివరీ బాయ్ కు తెలిపితే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు వినియోగదారులు సెల్ నెంబర్ 9742993339కు గానీ 08559-220088 కు సంప్రదించాలని తెలిపారు.

కలకత్తా డాక్టర్ హత్యాచారం దారుణం

నిందితులను కోర్టులు కఠినంగా శిక్షించాలి..
జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 9వ తేదీన కలకత్తాలోని ఓ డాక్టరును అత్యాచారం, హత్య చేసిన నిందితులకు కఠినంగా శిక్షలు విధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎన్ని చట్టాలు ఉన్నా, మహిళలు హింసలకు దాడులకు హత్యలకు గురవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా కేంద్రం నూతన చట్టాలను తీసుకొని వచ్చి పటిష్ట చర్యలు జాగ్రత్తలు తీసుకుంటేనే, మహిళలకు రక్షణ భద్రత కలుగుతుందని తెలిపారు. డాక్టర్ మృతికి కారుకులైన యావజ్జీవకారాగార శిక్ష చాలదని, ఉరితీయాలని తెలిపారు. డాక్టర్ కుటుంబం ఎంత బాధకు గురైందో, తలుచుకుంటే నేడు మహిళలు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, వేగవంతంగా నిందితులకు కఠిన శిక్ష పడేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ముగిసిన ఏడు శనివారాల వ్రతం వేడుకలు

ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జూలై 13 వ తేదీ నుండి ఆగస్టు 24వ తేదీ వరకు 7 శని వారాల వ్రతం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ, అర్చకులు, భక్తాదుల నడుమ నిర్వహిస్తున్నారు. చివరి రోజు శనివారం ఆలయంలో 50 మంది మహిళల చేత 7 శనివారాల వ్రతమును అర్చకులు రాజేష్ ఆచార్యులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సంయుక్తంగా చేయించారు. అనంతరం అర్చకులు వ్రతం ప్రాధాన్యతను, కథను భక్తాదులకు వివరించారు. చివరి శనివారం సందర్భంగా ఆలయంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు రాజేష్ ఆచార్యులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంతో ఈ వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీష్, కార్యదర్శి జింకా రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి చెన్నం శెట్టి శ్రీనివాసులు, రమేష పాల్గొన్నారు.

అగళి హెడ్ కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

● ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ రత్న

విశాలాంధ్ర-అగళి : అగళి పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయుల ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ వి.రత్న ఉత్తర్వులు జారీ చేశారు. అగలి పోలీస్ స్టేషన్లో జప్తు చేసిన ద్విచక్ర వాహనాన్ని ఓ మెకానిక్ షాప్ షెడ్డు వద్దకు తీసుకెళ్లి విడిభాగాలను మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ద్విచక్ర వాహనం యజమాని కంటపడడంతో అతను మెకానిక్ షాప్ దగ్గరికి వెళ్లి చూడగా అందులోని విడి భాగాలను తీసి హెడ్ కాన్స్టేబుల్ రామాంజినేయులు ద్విచక్ర వాహనానికి అమర్చుతున్న వైనాన్ని సోషల్ మీడియాలో వైరల్ చేసిన విషయం విదితమే. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ రత్న తీవ్రంగా పరిగణించి ప్రాథమిక విచారణ జరిపించి హెడ్ కానిస్టేబుల్ రామాంజినేయులు సస్పెండ్ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

మదీనా మసీదు కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని జామియా మసీదు ఆధ్వర్యంలో మదీనా మసీద్ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలు ముత్తవల్లిగా నాగూరు హుస్సేన్, వైస్ ముత్తవల్లిగా ఇస్మాయిల్, కార్యదర్శిగా న భీమ్ మసీద్ అల్తాఫ్, సభ్యులుగా చాంద్ బాషా, నసలీం, బాబుల్ల టైల్స్ అబ్దుల్లా, మెహబూబ్ భాష, షాదిక్, అయూబ్, అజీజ్, బాబు ఖాన్, కాజా, మదర్ వలీన్‌ను ఎంపిక చేశారు. ఎంపికైన వారు మాట్లాడుతూ మసీదు కమిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ మునాఫ్, రహమతుల్లా, అబ్దుల్ సలాం, అస్లాం, ఫారు, రాళ్లపల్లి షరీఫ్, అత్తర్ రహీం భాష తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో ఆక్రమణల తొలగింపు..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని బీసీ కాలనీ లోకి వెళ్లే ప్రధాన రహదారి ఇరుపక్కల ఆక్రమణలను తొలగించి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మేజర్ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆదేశించడంతో ఆక్రమలను జెసిపిల ద్వారా శనివారం వాటిని తొలగించారు. గతంలో ఈ రహదారి 33 అడుగులు ఉండగా ఇరుపక్కల కబ్జాకు గురవ్వడంతో వాహనాలు రాకపోవుటకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది, దీంతో వీటిని తొలగించడంతో డ్రైనేజీ పనులకు ఆటంకం తప్పిందన్నారు. కాలువలు లేనందున రోడ్లపైనే మురుగునీరు పారుతుండటంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే స్పందించి ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నల్లమాడ శంకర్, సాయి పాల్గొన్నారు.

మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మంత్రి క్యాంపు కార్యాలయం నందు శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు. మీరు పలు విషయాలపై చర్చించి బీసీ సంక్షేమం కోసం కృషి చేయాలని, అలాగే తీసుకెళ్ల సమస్యలపట్ల స్పందించాలని ఎమ్మెల్సీ బిటీ నాయుడు కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

బాలికలను రక్షిద్దాం బాలికలను చదవనిద్దాం...

- పెనుగొండ పీడీ శాంత లక్ష్మీ

సమావేశంలో మాట్లాడుతున్న మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ శాంత లక్ష్మీ

విశాలాంధ్ర-రొద్దం: పెదమంతూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో శనివారం ఆర్డిటి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలను రక్షిద్దాం.. బాలికను చదివిద్దాం అనే కార్యక్రమాన్ని శనివారం లఘు చిత్రాల ద్వారా బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెనుగొండ మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత లక్ష్మీ మాట్లాడుతూ బాలికలను చదివించి వారు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని, బాల్యవాహాలను అరికట్టి వారి జీవితాలను ఆదర్శంగా జీవించేందుకు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. బాలికలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన అనేక చట్టాలను అమలు పరిచే దిశగా అధికారులు, విద్యావంతులు కృషి చేయాలని తెలియజేశారు. ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలంలో బాలికల రక్షణ పై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, బాలికల విద్యాభివృద్ధికి వారి సంక్షేమానికి ఆర్డిటి సంస్థ పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. వక్తలు ఆదినారాయణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీల, ప్రధాన ఉపాధ్యాయులు, సూపర్వైజర్ సుజాత, గ్రామ మహిళా పోలీస్ నాగరత్నమ్మ, ఏఎన్ఎం పుష్ప బాలిక బాలికల రక్షణ చదువులపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, చిన్నారులు బాలికలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పనిముట్లు ఇవ్వాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు పని ముట్లు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు శనివారం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం శుభ్రం చేయాలంటే పనిముట్లు, పరకలు, పారలు, గ్లౌజులు, నూనె తదితర ,పనిముట్లు ఇవ్వాలని, కరోనా సమయంలో పని చేసిన కార్మికులందరినీ పనిలోకి తీసుకోవాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జనార్ధన, బాలకృష్ణ, తిరుపాల్ సూరి,సిఐటియు నాయకులు జగన్మోహన్,బాబ్జాన్ పాల్గొన్నారు.

ప్రజలంతా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వియా సాల్మాన్

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రజలందరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వియా సాల్మాన్ తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ గర్ల్స్ ఉన్నత పాఠశాల ఎదురుగా గల విజయలక్ష్మి ఆయుర్వేద ఆలయ అండ్ ఫిజియోథెరపీ క్లినిక్‌లో ఉచిత ఎముకల పటుత్వ పరీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సెల్వియా సాల్మాన్ మాట్లాడుతూ మన శరీరంలో ఎముకల పట్టుత్వం స్థితి ఎలా ఉంది, వాటికి తగిన వైద్య చికిత్సలను ఈ శిబిరంలో నిర్వహణ చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం అవోపా జిల్లా అధ్యక్షులు వెంకటేష్ బాబు, కార్యదర్శి సత్య రామ్, అవోపా పట్టణ అధ్యక్షులు డాక్టర్ సీబా నగేష్ గుప్తా, అవోపా జిల్లా ఇంచార్జ్ అన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ ఉచిత ఎముకల పట్టుత్వ పరీక్షా శిబిరం ఆవోప వ్యవస్థాపకులు కీర్తిశేషులు కృష్ణయ్య శెట్టి 40వ వర్ధంతి సందర్భంగా జందు ఫార్మా వారి సహకారంతో శిబిరం నిర్వహించామని తెలిపారు. ఎముకల పటుత్వ పరీక్ష(రూ.1,500) ఉచితంగా నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. శిబిరానికి 125 మంది పాల్గొనడం జరిగిందని, వీరందరికీ కూడా ఉచితంగా బిఎండి టెస్టును నిర్వహించామని తెలిపారు. అనంతరం డిప్యూటీ డిఎంఎల్ హెచ్ఓ సెల్వియా సల్మాన్‌ను, కలవల రాంకుమార్ను, జూటూరు రమణయ్యను అవోపా కమిటీ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలవల రాంకుమార్, ఆవోపా కార్యదర్శి కలవల కృష్ణ కిషోర్, కోశాధికారి దోరనాల పనిరాజ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా జందూ ఫామా కంపెనీ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఒకేసారి గ్రామ సభలకు జాతీయ స్థాయిలో ప్రశంసలు

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి...

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజున ఒకేసారి గ్రామ సభలు నిర్వహించడం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన 13,326 గ్రామపంచాయతీలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ప్రజలందరూ కూడా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని అభినందిస్తున్నారని తెలిపారు. గ్రామాలను పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసి గ్రామ అభివృద్ధి చేయడమే పవన్ కళ్యాణ్ లక్ష్యము అని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ ఐదు సంవత్సరాలు నిర్వీర్యమైన పంచాయితీరాజ్ వ్యవస్థను పునరుద్ధిస్తామని వారు తెలిపారు. ఎన్ ఆర్ జి ఎస్ లో 46 రకాల ఉపాధి హామీ పనులు గూర్చి గ్రామస్తులకు అవగాహన లేకపోవడంతో శుక్రవారం జరిగిన గ్రామసభలలో ప్రజలందరూ వాటి గురించి అవగాహన కల్పించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసి, గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పంచాయితీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఆ వ్యవస్థను పటిష్టపరిచడమే పవన్ కళ్యాణ్ ధ్యేయమని మరోసారి వారు తెలిపారు.

మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనం

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: మత్తు పదార్థాల వినియోగం వలన జీవితాలే నాశనమవుతాయని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో మత్తు పదార్థాల వాడకంపై సే నోట్ డ్రగ్స్ పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వినియోగం వాటివల్ల కలుగు దుష్పరిమాణాలు వాటి వలన కలుగే నష్టాలపై వివరించారు ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే సమాజం తిరోగమనములో పయనిస్తుందని తెలిపారు. అలాంటి చోట సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత లో మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే విషయమని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు.కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

మట్టి మాఫియాని అరికట్టాలని గ్రామస్థుల వినతి

విశాలాంధ్ర-కదిరి: మండల పరిధిలో జరుగుతున్న మట్టి మాఫియాను అరికట్టాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు గ్రామస్థులు వినతి పత్రాన్ని అందించారు.గాండ్లపెంట మండలం గొడ్డువెలగల పంచాయతి వీరన్నగట్టుపల్లి రహదారిలోని గుట్టలలో అక్రమ మట్టి వ్యాపారస్తులు పదుల సంఖ్యలో టిప్పర్లు పెట్టి తరలిస్తుండడంతో రోడ్లు పాడైపోవడంతో పాటు అనేక సమస్యలు ఎదురుకుంటున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పక చర్యలూ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బయప్ప,మాజీ ఎంపీటీసీ వీరమానాయుడు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : రాష్ట్రంలో వెటరన్ జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతానని గౌ.మంత్రి సవితమ్మ కీ పెనుకొండలో శనివారం ఆమెను కలసిన అనంతపురం - శ్రీ సత్య సాయి జిల్లాల వెటరన్ జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీ సమస్య న్యాయమైనదేనని, ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని అనంతరం సమాచార శాఖ మంత్రితో కూడా చర్చించి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా రాష్ట్రంలో వెటరన్ జర్నలిస్టులకు ఫ్రీ బస్సు పాసులు ఇచ్చే విధంగా ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అనంతపురం - శ్రీ సత్య సాయి జిల్లాల అసోసియేషన్ అధ్యక్షులు కే.బాబ్జాన్. ప్రధాన కార్యదర్శి జయరాం రెడ్డి, ట్రెజరర్ బావి శెట్టి, జాకబ్, హిందూపురం అంజప్ప, మాళప్ప,నారాయణ,లింగప్రసాద్ ఆనందవర్ధన్, నాగరాజు, సురేంద్రనాథ్, హిందూపురం రామస్వామి, తిమ్మప్ప పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకుడు చక్రధర్ యాదవ్

విశాలాంధ్ర-పెనుకొండ: బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ ను బిసి సంక్షేమ సంఘం నాయకులు బిసి చక్రధర్ యాదవ్ శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బీసీల సమస్యలపై ప్రస్తావిస్తూ పలు అంశాలపై చర్చించారు.బీసీలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వంతో చర్చించి బీసీల అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. బీసీ సంక్షేమ వసతి గృహాలలో సిబ్బంది కొరత, వసతి గృహాలకు నూతన భవనాలను నిర్మించాలని, వసతి గృహ అధికారుల కొరత జిల్లాలో అధికంగా ఉందని ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు చక్రధర్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం నాయకులు,బిసి విద్యార్థి విభాగం నాయకులు వేమయ్య, సుధాకర్, ఎర్రిస్వామి యాదవ్, తేజ, వాల్మీకి సాయి, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 25, ఆగస్టు 2024

వృథా అవుతున్న శ్రీరామిరెడ్డి తాగునీరు

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ మండలంలోని పలారం గ్రామ సమీపంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పైప్ లీకేజ్ కావడంతో నీరు వృధా అవుతున్నాయి. అసలే తాగునీటికి గ్రామాలలో ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇలా శ్రీరామిరెడ్డి పైప్ లైన్ పగిలిపోవడం తో నీరు వృధాగా పోతున్నాయి. గతంలో మడకశిర ప్రజల దాహార్తం తీర్చడానికి అప్పటి మంత్రి రఘువీరారెడ్డి ప్రత్యేక చొరవతో మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో భాగంగా గ్రామ గ్రామానికి ఫ్లోరైడ్ రహిత తాగునీరు అందించేందుకు ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన శ్రీరామిరెడ్డి తాగు నీటి పథకం లో నిర్వహణ లోపం వల్ల ఎక్కడికక్కడ పైపులు పగిలిపోవడంతో గ్రామాలలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శ్రీరామిరెడ్డి సాగునీటి పథకం నిర్వహణ పకడ్బందీగా ఏర్పాటు చేయడం, తదనంతరం తెలుగుదేశం పార్టీ తాగునీటి పథకాన్ని కొనసాగించడంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకున్నాయి. కానీ వైకాపా అధికారంలోకి రావడంతో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం సిబ్బందికి సరైన సమయానికి జీతాలు అంతకపోవడంతో నిర్వహణ లోపం తలెత్తింది. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ప్రజలు ఇప్పటికైనా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాన్ని పకడ్బందీగా కొనసాగిస్తూ గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కొంకల్లు గ్రామంలో ప్రతీసార ఇటీవల కొంకల్లు గ్రామంలో ప్రతీసార వ్యాధితో ఇటీవల కొంకల్లు గ్రామంలో ప్రతీసార ఇటీవల కొంకల్లు గ్రామంలో ప్రతీసార వ్యాధితో ఇటీవల కొంకల్లు గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ మనునాయక్ ను శ్రీ రామిరెడ్డి తాగునీటి పథకంలో జరుగుతున్న అవకతవకల గురుంచి నిలదీశారు. ఎమ్మెల్యే చొరవతోనైనా శ్రీ రామిరెడ్డి తాగునీటి పథకం సక్రమంగా అమలవుతుందో లేదో వేచి చూడాలి.

టీడీపీ సీనియర్ కార్యకర్తకు నివాళులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం బీ డి మర్రిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాకే తిరుపాల్ అకాల మృతి పట్ల ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, తిరుపాలు ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయాలని మండల నాయకులకు ఆదేశించడంతో ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, తిరుపాలు భౌతికాయానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో చికెన్ తిరుపాల్, కొలసాని చంద్ర, నారాయణస్వామి, బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం నుండి పడి అంగన్వాడీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ మండలం కే.నరసాపురం అంగన్వాడి కార్యకర్త రంగమణి (55), కగ్గలు నుంచి హిందూపురం వస్తున్న సమయంలో శనివారం బైక్ మీద నుంచి జారి పడి మృతి చెందారు. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె మనేసముద్రం కాపురముంటూ, కే నరసాపురంలో అంగనవాడి వర్కర్ గా పనిచేస్తున్నది. ప్రమాదవశాత్తు పడి రుచితం మృతి చెందినందున కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. 40 సంవత్సరాలుగా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ, అంగన్వాడి కార్యకర్త చనిపోతే, కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో అంగన్వాడీ జీవితాలున్నాయని, ఇప్పటికైనా ఆ మట్టి ఖర్చులు ఇస్తామన్న జీవో వెంటనే విడుదల చేయాలని హిందూపురం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి లావణ్య, ఉమాదేవి, పద్మ, జయమ్మ కోరారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

టెలికాం సేవలో ట్రాయ్ పాత్ర కీలకం

విశాలాంధ్ర-పుట్టపర్తి : టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సీఏజీ సభ్యులు బి.శారద పర్యవేక్షణలో శనివారం పుట్టపర్తి పట్టణంలోని డిఆర్డిఏ కార్యాలయం నందు టెలికాం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాయ్ న్యూఢిల్లీ వారి సహకారంతో కాగ్-మెంబర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిఆర్డిఏ పిడి నరసయ్య , జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ , జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగా ,అనూష, రోజా, హాజరయ్యారు. ఈ సమావేశంలో వినియోగదారులు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, యన్.జి.ఓ లు ,మహిళలు దాదాపు 108 మంది పాల్గొని , వినియోగదారుల సమస్యలకు పరిష్కారమార్గాలను టెలికాం అధికారులు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా అనవసరమైన (అవాంచిత) కాల్స్ వలన వినియోగదారులు, ముఖ్యంగా మహిళా వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు ట్రాయ్ గుర్తించిందన్నారు. అటువంటి కాల్స్ రాకుండా చేయడం కోసం వినియోగదారులు 1909 నెంబర్కు కాల్ చేసి అవాంచిత కాల్ నెంబర్ను 2సంవత్సరాల వరకు బ్లాక్ చేయవచ్చని చెప్పారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో ఐదు చోట్ల, సాతర్లపల్లి, అమగొండపాలెంల్ల, కింకరవాండ్లపల్లి, వీరఓబనపల్లి, దొన్నికోటవారి పల్లి గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ కొత్త టవర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్.డి.ఈ. క్రాంతికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పందన సోషల్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, ట్రెజరర్ శివ ,ఈసీ మెంబర్ లక్ష్మి, బిఎస్ఎన్ఎల్ డిఈ పృధ్వి ప్రసాద్, జేటిఓ వీరభద్ర పాల్గొన్నారు.

28 నుండి ఉరవకొండలో హజరత్ బీబీ జైనబి ఉరుసు

రాష్ట్రంలోని ఏకైక అమ్మవారి దర్గాగా గుర్తింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా కీర్తి గడించిన హజరత్ బీబీ జైనబి అమ్మవారి ఉరుసు ఉత్సవాలు ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు ఉరవకొండలో జరగనున్నాయి. హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నంగా అమ్మవారు ప్రసిద్ధిగాంచారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉరవకొండలో అమ్మవారి దర్గా ఉండడం విశేషంగా చెప్పుకోవచ్చు.

ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకున్న దర్గా....బీబీ జైనబ్బి అమ్మవారి దర్గా ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకుంది. అపురూప శిల్పకళలతో విరాజిల్లుతుంది. అరబ్ దేశంలోని పవిత్ర మక్కా ప్రాంతంలో ఏర్పాటు చేసిన జన్నత్ క దర్వాజా(స్వర్గ ద్వారం) ను పోలిన కట్టడాన్ని కర్ణాటక ప్రాంతానికి చెందిన కళాకారులతో ఇక్కడ ఏర్పాటు చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా లోని ఖాజా బందే నవాజ్ దర్గా తరహాలో ఇక్కడ గాజు గోపురాన్ని నిర్మించారు. అజ్మీర్లో ప్రసిద్ధిగాంచిన గాంచిన క్వాజా గరీబ్ నవాజ్ దర్గా తరహాలోని భారీ దేగ్ ఏర్పాటు చేశారు.

ఈనెల 28 నుంచి ఉరుసు ఉత్సవాలు ప్రారంభం....అమ్మవారి ఉరుసు ఉత్సవాలు ఈనెల 28 నుండి ప్రారంభమవుతాయని దర్గా కమిటీ అధ్యక్షులు హెరాతూరు భాష తెలిపారు. 28న గంధం, 29న ఉరుసు, 30న జిహారత్ వేడుకలతో ఉత్సవాలు ముగిస్తాయన్నారు. ఉరుసు వేడుకల్లో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత కావాలి పోటీదారుడు రైస్ అనీష్ శబరి ఈనెల 30న కవాలి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఉరుసు వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

టవర్ క్లాక్ చుట్టూ వ్యాపారాలు వద్దు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో టవర్ క్లాక్ చుట్టూ ఆకుకూరలు, కూరగాయలు వ్యాపారం నిర్వహించడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆదివారం నుంచి టవర్ క్లాక్ చుట్టూ ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే రాదని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శనివారం ఆయన వ్యాపారుల వద్దకు వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలగడం వల్ల తరచు ఫిర్యాదులు చేస్తున్నారని ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం లేని ప్రాంతంలో వ్యాపా రాలు నిర్వహించుకోవాలని తెలిపారు.

అవార్డు పొందిన ఎంఆర్సి సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన గోరంట్ల ఎం ఆర్ సి సిబ్బంది కి ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, పట్టణంలోని గుమ్మయగారిపల్లి వద్ద గల ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మండల విద్యాధికారులు జాన్ రెడ్డప్ప మరియు గోపాల్ ల ముఖ్య అతిథులుగా జరిగిన ప్రత్యేక ఆత్మీయ సమావేశంలో అవార్డు గ్రహీతలైన నూర్ మొహమ్మద్, నాగరాజు, పద్మజ , అరుణ కుమారిలకు ఘనంగా సత్కరించారు అలాగే వారు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చేస్తున్న సేవల పట్ల కొనియాడారు, కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రెసిడెంట్ లక్ష్మీపతి, గౌస్బాషా, మధుసూదన్, అల్లాబకష్, కృష్ణారెడ్డి, నాగేంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

రైతులకు పరికరాలు అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మండలం శెట్టిపల్లి గ్రామంలో శనివారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు డ్రమ్ములు, ఒక టార్పాలిన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డి సారయ్య, టీడీపీ మండల కన్వీనర్ సిద్దయ్య, జడ్పీ జెడ్ బి ఎన్పి సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుడిబండ : కొంకల్లు గ్రామ పొలిమేరన వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి శ్రావణమాసం కావడంతో భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలో గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాలు ఎస్.రాయపురం, మందలపల్లి, పూజారిపల్లి కర్ణాటక రాష్ట్రంలోని బట్టువనహళ్లి, పావగడ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు స్వామివారికి తైలాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ తదితర పూజలతో పాటు అన్నదానం నిర్వహించారు.

ఆటో స్టాండ్ బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని మేడాపురం క్రాస్ నందు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఆధ్వర్యంలో భగత్ సింగ్ టాటా ఏసీ గూడ్స్ ఆటో స్టాండ్ బోర్డుని ఏర్పాటు చేశారు. ఆటో కార్మికులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడంలేదని వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు నాయకులు రాము, కార్యదర్శి లావణ్య, రియాజ్, నవీన్, మోహన్, అంజనప్ప, రామంజి తో పాటు మిగిలిన అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఉచిత వైద్య శిబిరం..

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు పంచాయితీ పరిధిలోని ఆదేపల్లి తండాలో శనివారం నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించుటకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సంతెబిదునూరు వారి ఆధ్వర్యంలో రక్తహీనత కీళ్లవాతము అధిక రక్తపోటు మొదలగు వ్యాధులకు గిరిజనులకు మాత్రమే ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ వై అనురాధ తెలిపారు. ఆయుష్ శాఖ ఆంధ్రప్రదేశ్ కమిషనర్ వారి ఆదేశాలను సారం ఈ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఈ.సోమశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాంగ సంక్షేమ సంఘం సేవా కార్యక్రమాలు అభినందనీయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల పట్ల ఉరవకొండ గవి మఠం దేవస్థానం ఉత్తరాధికారి కర్రీ బసవ రాజేంద్ర స్వామి అభినందనలు తెలియజేశారు. శనివారం స్థానిక దేవాంగ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఏసీలను స్వామి ప్రారంభించారు. కళ్యాణ మండపం నిర్వాహకులు పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఆర్థిక సహాయాలను అందించడం, ప్రతిభ కలిగిన విద్యార్థులను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం, సీనియర్ చేనేత కార్మికులకు సన్మానాలు చేస్తూ చేనేత వృత్తిని గౌరవించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

హెడ్కానిస్టేబుల్ మానవత్వం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో మతిస్థిమితం లేక ఆకలితో అలమటిస్తున్న ఓ అభాగ్య వృద్ధునికి శింగనమల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జింకల భాష ఆకలి తీర్చాడు. శింగనమల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మతిస్థిమితం లేక ఊరంతా కలియ తిరుగుతున్న వృద్ధుడు ఆకలితో అలమటిస్తూ అటు ఇటు తిరుగుతుండగా చలించి పోయిన దగ్గరున్న హోటల్లో అన్నం తీసుకుని వచ్చి అతనికి ఆకలి తీర్చారు. అడగందే అమ్మయినా అన్నం పెట్టదంటుంటారు.. ఆయన మానవతా దృక్పథంతో స్పందించడంపై అందరూ ప్రశంసలు కురిపించారు.

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం మున్సిపల్ పరిధి లోని న్యూ హస్నా బాద్ అంగన్వాడి కేంద్రం- 3 నందు శనివారం రోజు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. బాల, బాలికలను కృష్ణుడు, యశోద, గొల్లభామల వేష ధారణతో అలంకరించి పాటలతో అలరింపచేశారు. కృష్ణాష్టమి గూర్చి అంగన్వాడి వర్కర్లు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త రాజేశ్వరి, హెల్పర్ అఫ్రీన్, అంగన్వాడి చిన్నారుల తల్లులు తోపాటు చిన్నారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, షేక్షావలి పల్లి,నరేష్,చలపతి అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలు విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సదాలోచనతో చేపట్టిన గ్రామ సభలు విజయవంతమయ్యాయి. అందుకు సహకరించిన అధికారులకు నాయకులకు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మను పురుషోత్తం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించడంతో జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కాయని ఉపాధి హామీ పనులు ఆమోదం, పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి పవన్కళ్యాణ్ చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటున్నా రన్నారు. పార్టీలకతీతంగా గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుట్లూరు: గొల్లపల్లి గ్రామంలో ఆర్డిటి స్కూల్ ఆవరణంలో హర్షిత ఆసుపత్రి వారి సౌజన్యంతో సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్, గ్యాస్ ట్రబుల్, ఒళ్ళునొప్పులకు, థైరాయిడ్, అపెండెక్స్, గాల్బ్లాడర్లో, రాళ్లు, గర్భాశయం సంబంధించి, హెర్నియా, వరిబీజం, పేగు మడతలు, మొలలు, వెరికోస్ వైన్స్ మొదలగు జబ్బులకు డాక్టర్ జి. రాము నేతృత్వంలో డాక్టర్. రామచంద్ర పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు మందులు ఇచ్చారు. మార్కెటింగ్ మేనేజర్ డి.హరి, హాస్పిటల్ ఇన్చార్జి మదు, ఆసుపత్రి సిబ్బం పాల్గొన్నారు.

సుప్రీం కోర్ట్ తీర్పుకు కట్టుబడి తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ అమలు చేయాలి...

విశాలాంధ్ర-కూడేరు: సుప్రీంకోర్టు తీర్పు కట్టుబడి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వి.హెచ్. పి. ఎస్. అధికార ప్రతినిధి పెద్దన్న, ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు పేర్కొన్నారు. శనివారం కూడేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల కాలం నుండి మాదిగ ఉపకులాలలకు సమాన వాటా కోసం మందకృష్ణ మాదిగ 1994లో ఎమ్మార్పిఎస్ ను స్థాపించి విశ్రాంతి లేకుండా ఎన్నో కష్టాలు ఎన్నో బాధలు ఎన్నో ఇబ్బందులు పడిన తన ఉద్యమాన్ని కొనసాగించడంతోనే నేడు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి, మరి అదే విధంగ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అదేవిధంగ బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి వర్గీకరణకు సహకరించిన ప్రజాసంఘాల వారికి రాజకీయ పార్టీల వారికి ప్రజలకు పేరుపేరున ప్రతి ఒక్కరికీ కృతజ్ఞత అభినందనలు తెలిపారు. తీర్పుని గౌరవించి మన తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమంత్రివర్యులు తక్షణమే అమలు చేయాలని, వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే బ్యాక్లాగ్ పోస్టులు ప్రభుత్వ అన్ని రంగాలలో ఎస్సీ ఉప కులాలకు న్యాయం జరిగే విధంగ చర్యలు చేపట్టాలని కోరారు.

నేడు గుత్తి నగర ఉత్సవ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం శ్రీ సాయి డిగ్రీ కళాశాల ఎదుట ఉన్న వసుధ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నగర ఉత్సవ కమిటీ ఏర్పాటు కోసం సమావేశానికి హాజరుకావాలని ప్రకటనలో పుర ప్రజలకు కోరారు. గౌతమపురి సమస్త హిందు మిత్రులకు ఆహ్వానం పలికారు.

నిజాయితి అధికారులు వద్దు.. అవినీతి అధికారులు ముద్దా..!!

విశాలాంధ్ర -రాయదుర్గం : రాయదుర్గం లో నిజాయితీ గల అధికారులకు చోటులేదా... అవినీతి అధికారుల ముద్దా అని బహుజన సమాజ్ వాది పార్టీ (బిఎస్పి) పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగ రాజు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రాయదుర్గం తాసిల్దార్ గా అలెగ్జాండర్ ను నియమించింది కానీ ఇక్కడ ఉన్న నాయకులు అడ్డుకొని వెనక్కి పంపించడంలో అంతర్యం ఏమిటో తెలపాలని నిజాయితీకి మారుపేరుగా ఉన్న అలెగ్జాండర్ ను బాధ్యతలు కూడా చేపట్టకముందే వెన్నకి పంపించడం చూస్తేనే తెలుస్తుంది అవినీతికి ఏమాత్రం ప్రోత్సహిస్తున్నారనే విషయం తేట్టతెల్లం అవుతుంది,అలెగ్జాండర్ లాంటి నిజాయితీ గల అధికారి రాయదుర్గం ఎమ్మార్వో గా రావడం సామాన్య ప్రజలకు.ఎంతో మేలు జరుగుతుంది,ఇప్పుడున్న ప్రభుత్వం. అలాంటి నీతి నిజాయితీ గల ఆఫీసర్లను. రాయదుర్గంలో నియమిస్తే ఎంతో బాగుంటుంది.అంతేకాని గతంలో రాయదుర్గంలో గత ప్రభుత్వంలో ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులనే మళ్ళీ నియమిస్తు న్నారు. దీనిపై ఒక్కసారి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వము పునర్ ఆలోచన చేయాలన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ. ఇలాంటి అవినీతిపరులే రాజ్యమేలుతారా? ప్రభుత్వం ఎమ్మెల్యే ఒక్కసారి ఆలోచన చేసి. రాయదుర్గంలో అవినీతి అధికారులను. తొలగించి నీతి నిజాయితీగా పనిచేసే అధికారులకు అవకాశం కల్పించి. బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చాలని కోరారు.

బీజేపీలో చేరిన డాక్టర్ గోపీనాథ్కు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని త్రిపుర రిసార్ట్ వద్ద శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి సత్య సాయి జిల్లా పెనుకొండ నివాసైన త్రిపుర రిసార్ట్స్ అధినేత గోపీనాత్ బీజేపీలో చేరిన సందర్భంగా పెనుకొండ, సోమందేపల్లి, మండల నాయకులు జిల్లా నాయకులు కలిసి కట్టుగా పార్టీని అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏనుమూల రామకృష్ణ, శ్రీధర్, నాయకులు అంగడి రామాంజనేయులు, జయరామ్ యాదవ్, అసెంబ్లీ కో కన్వీనర్ రవి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, పెనుగొండ సోమందేపల్లి మండల అధ్యక్షులు మధు, సోమశేఖర్, హనుమంతు పాల్గొన్నారు.

కొడికొండ చెక్ పోస్టును తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: నూతనంగా హిందూపురం డి.ఎస్.పిగా బాధ్యతలు స్వీకరించిన కె.వి మహేష్ సంబంధిత ఇన్స్పెక్టర్లతో సబ్ డివిజన్ పరిస్థితులు లా, ఆర్డర్ క్రింది స్థాయి సిబ్బంది పనితీరు ఈ మధ్యకాలంలో పత్రికలలో ప్రచురితమైన వార్తలు వాటిపై నిజానిజాలను క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించి మీడియా మిత్రులకు తెలియజేయడమైనది. హిందూపూర్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కొడికొండ చెక్పోస్ట్, తూముకుంట చెక్ పోస్ట్ లలో పోలీస్ సిబ్బందికి తోడ్పడే విధంగా అదునాథన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు రంగం సిద్ధం చేస్తున్న పోలీస్ శాఖ. దీనివల్ల అక్కడ ఎటువంటి అవకతవకలు జరగకుండా పోలీస్ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం చేయడానికి అవకాశం లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకునేందుకు రెండు చెక్ పోస్ట్ లలో శనివారం పర్యవేక్షించడం జరిగింది. దీనిపై డి.ఎస్.పి, సిఐలు స్పందిస్తూ ఇటీవల వివిధ పత్రికలో కోడికొండ చెక్పోసస్టు తూముకుంట చెక్ పోస్ట్ వద్ద జరుగుతున్న ఘటనలపై పోలీస్ శాఖలోని పై అధికారులు విచారించి ఆ కథనాలు అవాస్తవాలు అని, ఇలాంటివి పత్రికలలో ప్రచురించడం వలన పోలీస్శాఖకు ఉన్న ప్రతిష్టకు భంగం కలిగిస్తాయని, నిజాయితీగా పనిచేసే పోలీసులు యొక్క ఆత్మస్థైర్యం దెబ్బతినే అవకాశం ఉన్నది అని పేర్కొన్నారు. ఏదైనా చట్టవ్యతిరేఖ పనులు పోలీసులు చేసినట్లు అయితే అటువంటి వారి మీద జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

రెడ్ క్రాస్ హాస్పిటల్ నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-గోరంట్ల: బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిలోని గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద జాతీయ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో హాస్పిటల్ నిర్మాణం చేపట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థల పరిశీలన చేశారు. గోరంట్ల మండలంలోని పాలసముద్రం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పాలసముద్రం గ్రామం పొలంలో సర్వే నంబర్ 130-3 లో 4.52 భూమిని జాతీయ రెడ్ క్రాస్ సంస్థ హాస్పిటల్ నిర్మాణం కోసం కలెక్టర్ టి ఏస్ చేతన్, ఆర్డీఓ భాగ్య రేఖ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జీఎం శేఖర్,గోరంట్ల మండల ఇన్చార్జి తహ సీల్దార్ రెడ్డి శేఖర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి లు భూమిని పరిశీలించారు. చైర్మన్ జీఎం. శేఖర్ మాట్లాడుతూ కోరిన వెంటనే మాకు ఎంత గానో సహకరించి ప్రజలకు ఉపయోగ పడే ఇటువంటి సంస్థకు తమ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చి సంస్థకు స్థలం కేటాయించిన కలెక్టర్ చేతన్కి, ఆర్డీఓ భాగ్యరేఖకు రెవెన్యూ సిబ్బందికి రెడ్క్రాస్ సంస్థ తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొట్టు శ్రీనివాసులు ,మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బోయలక్ష్మి నారాయణ, వడిగేపల్లి సర్పంచ్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలి

విశాలాంధ్ర-మడకశిర : నగర పంచాయతీలోని వార్డుల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన ఉపాధి హామీ పథకాన్ని నగర పంచాయతీలో వర్తింపుజేయాలని కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో 20 వార్డులు,దాదాపు21,500 జనాభా ఉన్నారని అక్కంపల్లి,గొల్ల హట్టి,మాలే రొప్పం,దాసరి బండ బేగార్లపల్లి,చీపులేటి తదితర ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించాలనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఉపాధి హామీ పథకాన్ని నగర పంచాయతీలో వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

26న మాధవరాయ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మాధవరాయ దేవా లయం ఆవరణలో 26న సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు, అందులో భాగంగా ఉదయం 9 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద నుండి మాధవరాయ దేవాలయం వరకు ప్రధాన రహదారిలో ఊరేగింపుగా రావడం జరుగుతుందన్నారు, అనంతరం మాధవరాయ దేవాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలతో పాటు మాధవరాయ స్వామికి కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు, అనంతరం భక్తులందరికీ అన్నదాన చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చేవారు తమ పిల్లలకు శ్రీకృష్ణ గోపికల వేషధారణతో తేవాలని కోరారు.